# పంకజమూ పెళ్ళి చేసుకుంది!

తెనాలి సుశీలాదేవి




**మాంగల్యం** తంతునేన .... మమజీవన **హేతువా....**

**మంత్రాలు మారు**మ్రోగుతున్నాయి.

**ఆకుపచ్చని తోరణాల** పందిరి క్రింద **బంగారు మాంగల్యాలు** గ్రుచ్చబడిన పసుపు **పచ్చని సూత్రాన్ని** వధువు మెడలో అలంక**రిస్తున్నాడు వరుడు.**

**మంగళ వాద్యాలు** మిన్నుముట్టాయి.

**పూల జల్లులా కురిశాయి** అక్షింతలు.

**పెళ్లి మంటపం** ప్రక్కగా పందిరి గుంజకు ఆనుకుని నిలబడి వుంది పంకజ. తదేక దీక్షతో వివాహ తంతు చూస్తున్నదన్న మాటేగానీ ఆ పిల్ల ఆలోచనలు యెక్కడో శూన్యంలో ప్రయాణం చేస్తున్నట్టున్నాయి. వాటికొక తీరు లేదు. తెన్నులేదు. మొదలయ్యే చోటేదో తెలియదు. వాటికి గమ్యం అంతకంటే లేదు.

"ఏమిటే అలా నిలబడిపోయావు."


ప్రక్కనున్న స్నేహితురాలు మోచేత్తో పొడవడంతో వులిక్కిపడింది పంకజ.

అప్పటికే అందరూ అక్షింతలు చల్లటం అయిపోయింది.

తన గుప్పిట్లోవున్న బియ్యపు గింజలకేసి తదేకంగా ఓ క్షణం చూసింది. మరుక్షణమే వాటిని మెల్లిగా తన స్నేహితురాలయిన పెళ్ళికూతురి తలమీద పడేలా విసిరింది.

జల్లే కురిసి ఆగిపోయాక నిముషం ఆలస్యంగా మళ్ళీపడిన తుంపరలా వర్షించిన ఆ అక్షింతలు వచ్చిన దిక్కుకేసి చురుగ్గా చూశారు వధూవరులు.

మామూలు భాగోతం



'తనే' నన్నట్లుగా చిరునవ్వు విసిరింది పంకజ.

నవ్వుకున్న ఆ క్షణంలోనే ఆ అమ్మాయి కళ్లు ఆత్రుతగా వారిద్దరినీ పరికించాయి.

పెళ్ళికొడుకు కొంటెగా పెళ్లికూతురి కళ్ళల్లోకి చూస్తున్నాడు. ఆ చూపులకు ముగ్ధురాలయినట్టుగా సిగ్గుగా తల వంచుకుంది పెళ్ళికూతురు.

ఆసక్తిగా చూస్తోంది పంకజ. పురోహితుడు తలంబ్రాలు పోయిస్తున్నాడు. దంపతులు ళ్ళతో పోటాపోటీగా తలంబ్రాలు పోసుకుంటున్న వాళ్లిద్దరి కళ్లలో కోటి వెలుగులు. లక్ష కాంతి పుంజాలు. ఆరాధనగా తన్మయత్వంతో చూస్తుండిపోయింది పంకజ.

పౌరోహితుడు యింకా యేదేదో చేయిస్తున్నాడు ఆ యిద్దరిచేత. ఆ వివాహ తంతు ఎంతో పవిత్రంగా వుంది. ఎంతో ఆనందంగా వుంది. మధ్య మధ్య యెంతో హాస్య భరితంగా వున్నా అప్పడప్పుడూ అందరికీ తా కళ్లనీళ్లు తెప్పిస్తూనూ వుంది.

పెళ్లిపీటల చుట్టూ పడిన ఆ తలంబ్రాల బియ్యం చేతుల్లోకి తీసుకుని కొందరు పెద్ద వాళ్లు పెళ్లీడు వచ్చిన పిల్లలమీద చల్లుతున్నారు. వాళ్లు సిగ్గుపడి పక్కకు తప్పుకుంటున్నారు.

అలా చల్లితే ఆ పిల్లలకి త్వరగా పెళ్ళిళ్లు అవుతాయట.

అటూ యిటూ చూసి తననెవరూ గమనించటంలేదని గ్రహించి మెల్లగా వంగి పీటల దగ్గరగా పడ్డ తలంబ్రాలు లోంచి గుప్పెడు తీసుకుంది పంకజ.

పెళ్లికూతురు లేచి నిలబడింది. ఆమె పాదాల ముందు కూర్చుని....ఆ పెళ్లికొడుకు ఆ పాదాలను సుతారంగా తన అరచేతుల్లో పట్టుకుని, నాజూకయిన ఆ కాలి వ్రేళ్లకు తళ తళలాడే వెండిమట్టెలు అలంకరిస్తున్నాడు. తల వంచుకుని మట్టెలు తొడుగుతున్నవాడల్లా చప్పున తలెత్తి పైకి చూశాడు. అతడ్నే చూస్తున్న పెళ్లికూతురు సిగ్గుపడి ...చూపులు తప్పించుకోబోయి, భీతహరిణలా ప్రక్కలకు చూడటం చూసి పంకజం మనసు ఝల్లు మంది.

ఎదురుగా జరుగుతున్న ఆ మధురమైన దృశ్యాలు తన అనుభవాలుగా వూహించుకుంటున్న ఆ పిల్లమనసులో వెన్నెల కురుస్తున్నట్లుగా వుంది. వెంట వెంటనే ఆ వెన్నెలని కబళించి వేస్తున్న తన జీవితం చీకటిలా ముసురుకుంటోంది.

ఆ చీకటిలోంచి తనకు విముక్తి లేదా? తన జీవితానికి వెన్నెల రాదా....

కళ్లముందు విందుచేస్తూ మనసులో మధురానుభూతులను సృష్టిస్తూన్న యీ సుందర దృశ్యాలు మరుగుపడి తన చీకటి జీవితం లోకి ఆలోచనలు మళ్లటం భరించలేక పోయింది.

అతి ప్రయత్నం మీద వాటినుండి బయట పడింది.

వసంతం నింపిన బిందెలో బంగారు వుంగరంకోసం వెతుకుతున్నారు వధూ వరులు.

ఆ బిందెలో..ఆ నీళ్లలో..ఆ రెండు చేతులు..

ఒకదానొ్నకటి గిల్లుకుంటున్నాయో .... పట్టుకుంటున్నాయో..వాళ్ల ముఖాల మీద సిగ్గు..కలవరపాటు..కొంటెతనం .. బిడియం గెలుపు..ఓటమి..

నిజంగా యీ వివాహం అనేది ఒక వరమే అయితే..ఆ వరం దేవుడు ప్రతి ఒక్కరికీ యిచ్చినదే అయితే ఆయన దృష్టిలోంచి తన లాంటి వాళ్లు కొందరు ఎలా తప్పిపోయారు. ఆ వరం తమకు ఎలా దక్కకుండా పోయింది.

పంకజానికి ఏదో అసంతృప్తి. ఆ పిల్ల ఆలోచనల్లో ఏదో ఉద్విగ్నత. పెళ్లి తాంబూలం చేతుల్లో పట్టుకుని యింటికేసి నడుస్తోందన్న మాటేగానీ ఆ పిల్ల ఆలోచనలు పెళ్లి చుట్టూనే తిరుగుతున్నాయి. ఆ కళ్లముందు ఆ పందిరి ఆ పెళ్లి పీటలు, మంత్రాలు, వివాహపుతంతు యివే మెదులుతున్నాయి.

చప్పున తన గుప్పిడి విప్పింది. అప్పుడు తీసుకుని అట్టే పెట్టుకున్న తలంబ్రాలబియ్యం అలాగే వున్నాయి. గుప్పిడి మూసుకునే వుంది కాని వాటి సంగతే మరిచిపోయింది.

దారిలో ఓ చోట క్షణం ఆగింది. దగ్గరలో ఎవరూ లేరు. గుప్పిట్లో బియ్యం తన తలమీద మెల్లగా జారవిడుచుకుంది. వాటిని చల్లుతూ ఆశీర్వదించడానికి అక్కడెవరూ లేరు. కానీ ఆ పిల్ల ఆ క్షణంలో కనబడని భగవంతుడిని కోరుకుంటోంది ఆ వరం తనకూ ప్రసాదించమని.


తన జీవితంలో అలాంటి అదృష్టపు ఘడియలు వస్తాయా? యిలాగే పచ్చని పెళ్లి పందిట్లో ఆ పెద్ద పెద్ద పెళ్లి పీటలమీద పెళ్లి కూతురిగా కూర్చునేందుకు నోచుకుందా?

అందరిలాగే తనూ మానవజన్మ ఎత్తింది. కలలుగనే ఆడపిల్లగా ఎదిగి, వయసూ, వగలూ నింపుకుంది. ఆ వయసు తన శరీరానికి వన్నెలు తెచ్చింది. ఆ వగలు తన గుండెల్లోని వూహలకు వుయ్యాలలు కట్టి వూగిస్తోంది.

అయినా ఎందుకు? మరెందుకు ఆ ఘడియలు తన జీవితంలో రావేమోననే దిగులెందుకు? యెందుకేమిటి. తెలీదూ. తెలుసు. తెలుసు. రావు. రావు. ఆ ఘడియలు తన జీవితంలో లేవు ... యెందుకని యెందుకని.

తను..తను..పంకంలో పుట్టింది. తన పుట్టుకకొక వ్యక్తిత్వం లేదు. తన బ్రతుక్కొక స్థిరత్వం లేదు. తనకు పరువులేదు..

గిర గిర తిరిగే చక్రవర్తు లా
ఎదలో ఒరిగే ప్రేమమత్తులా
ఫోటో : . ె. శివన్నారాయణ



ప్రతిష్ట లేదు. కావి, కాని తమ ఇంట్లో తమందర్నీ కలిపి కాల్చేంత డబ్బుం . ఆ డబ్బుతో తెచ్చుకోగల విలాసా న్నీ వున్నాయి. అయినా....అయినా...

"తండ్రిపేరు?" స్కూలు అప్లి కేషన్ ఫారమ్‌లో.

పేరు..పే..రు..ఏదని ఏ పేరు ఎవరి పేరు..

తన గుండెల్లో దావాగ్ని. ఆ సెగలకు ముఖం కమిలిపోయింది. తల్లిపేరయితే చెప్పగలదు. కాని తండ్రి..తండ్రి..

తన ఇంటి గుమ్మం ఎక్కే ఎన్నో తెలియని కాళ్లలో ఏ పాదాలు తన తండ్రివి.తండ్రెవరో తెలియని తనలాంటి అభాగ్యులకన్నా, ఒక తండ్రి అంటూ కొన్నాళ్లయినా వుండి ఆ తరువాత పోగొట్టుకున్న ఆ పిల్లలు అదృష్ట వంతులేకాదూ. గార్డియన్‌గా తన తల్లి పేరు వ్రాయించి యింటికొచ్చి గుండెలు పగిలేలా ఏడ్చింది పంకజ.

ఆ గుండెల్లో మండే మంటలు కానీ రేగే సెగలు కానీ, పొంగే లావా కానీ తనకు మాత్రమే తెలుసు. చెప్పాలంటే యింకా కొందరికి తెలుసు. అయితే వాటికి ప్రాణం లేదు. తన గది గోడలకు, వాటికి తగిలించబడి వ్రేలాడుతున్న ఫోటోలకు తన మంచం మీది పరుపుకు, రోజూ తన కన్నీళ్లను తమలో యిముడ్చుకుంటున్న ఆ దిండ్లకు, తన ప్రతిబింబాన్ని తనకు ప్రత్యక్షంగా చూపే నిలువుటద్దానికి తెలుసు.

"చదువూ వద్దు. చట్టు బండలూ వద్దు" మూతి మూప్పయి మూడు వంకరలు తిప్పింది అమ్మమ్మ.

"చదువుతో మనకేం పని తల్లీ. వీధిలోకి వెడితే పదిమంది పాపిష్టి కళ్లూ యీ అందం మీదే వుంటాయి. మేష్టారిని రమ్మంటాను. కమ్మగా సంగీతం నేర్చుకో," లాలిస్తూ తనను దగ్గర కూర్చోబెట్టుకుని చెప్పింది అమ్మ.

అమ్మమ్మ మూతి వంకరలు కానీ, అమ్మ అనునయాలు కానీ తన నిర్ణయాన్ని మార్చ లేక పోయాయి.

"పిల్ల పమిటలేస్తోంది. ఇంకీ చదువు చాలు" అమ్మమ్మ వుద్బోధ.

"పంకజం. ఇంకీ బడి చాలులేమ్మా. వయసొచ్చిన పిల్లవు. బజారు వెంబడి.... అందునా మనలాంటి వాళ్లు."

మనలాంటి వాళ్ళు....మనలాంటి వాళ్ళు ఏం మనం అందరిలాంటి వాళ్ళం కామా. మనసు మారుమూలల్లో బయటికి రాలేని తిరుగుబాటు. తనకు తెలుస్తోంది. స్కూలు లోనూ....తను వెడుతున్న దారివెంటా.... తననెన్ని చూపులు వెంటాడు తున్నాయో. ఎన్ని పాపిష్టికళ్ళు వేటాడుతున్నాయో. అబ్బా యిలు మిగతా అమ్మాయిలనికూడా అల్లరి పెడుతూంటారు. అయినా తనని పెట్టే అల్లరిలో యేదో స్వతంత్రం. తమకేదో తన మీద హక్కువున్నట్టు. వ్యంగ్యం, హాస్యం, హేళన. వాళ్ళచూపులు తన శరీరాన్ని గుచ్చు తున్నట్లు, వాళ్ళ మాటలు తన మనసుని తూట్లు పరచేట్లు.

"ఓలమ్మా...తిక్క రేగిందీ" లేని రాగాలు పలుకుతారు.

'కసిగా వుందీ....కసికసిగా వుందీ'.

"ఒక్కరాత్రి వచ్చిపోవే, నీరేటెంతో యిచ్చుకుంటానే" సొంత కవిత్వాలు. ఎందుకు వాళ్ళకీ అలుసు. మిగిలిన అమ్మాయిల ముందుండే జంకు తన యెదుట వుండవెందు కని? తన వునికే అలాంటిదా. తనకు రక్షణ లేదనా.

అందరికీ అమ్మా, నాన్నా వున్నారు. సాంఘికంగా వాళ్ళకి గౌరవ ప్రతిపత్తులు వున్నాయి. వాళ్ళు తిరగబడితే వాళ్ళవెనుక కొండంత అండదండలున్నాయి. కాని.... తనకి....తన నా విధంగా ఆదుకొనే వాళ్ళు యెవరు?

ఈ ముళ్ళకంపల మధ్యనుంచి గాట్లు పడ కుండా తను తన లక్ష్యాన్ని చేరగలదా? తనను రక్షించే వాళ్ళు వున్నారా?

"నీకు 'కన్నెరికం' యెప్పుడు చేస్తానో అని యెందరో తిరిగి తిరిగి అడిగి పోతు న్నారు పంకజా."

"అమ్మా" బాణందెబ్బ తగిలిన లేడి కూనలా అరిచింది పంకజ. కన్నుల్లో కమ్ము కున్న నీళ్ళు ఒక్కమాటనూ బయటకి రానీ లేదు. గిర్రున వెళ్ళి మంచంమీద పడి పోయింది.

'కన్నెరికం' తల్లిమాటల్లో వినబడిన అ




ఒక్కపదం గుండెలమీద సమ్మెటపోటులా తగుల్తోంది.

ఈవిషవలయంలో చిక్కుకోటం తప్పదా? అమ్మమ్మలాగా .... అమ్మలాగా తనూ డబ్బుపారేసే ప్రతి మగవాడి పంజాలోనూ ఇరుక్కుపోవలసిందేనా?

తల్లి, అమ్మమ్మల డబ్బు దాహానికి, ఆ డబ్బు పారేసే కామాంధుల తృష్ణకు తను బలికావలసిందేనా.

తన గుండెను కాల్చి, తన కోరికను మసి చేసి తనను అమ్మి సొమ్ము చేసుకోవాలనుకునే వీళ్ల దాహం తీర్చడానికేనా తనసొగసు, వయసు, యౌవనం. కాని తనకు....తన గుండెల్లో మెదిలే కోరిక, తను కాంక్షించే స్వర్గం తనే సర్వస్వంగా భావించే ఒకే ఒక్క మగవాడికి, తనను భార్యగా స్వీకరించి తన గుండెలలో కాపురం పెట్టుకునే వాడికి తన వయసు, వలపు, సొగసు అన్నీ ధారపోయాలనుకుంది. అటువంటి వాడిని భర్తగాపొంది అతని ఒడిలో తల దాచుకోవాలని, అతని చేతులలో లాలన పొందాలని, అతడి సాహచర్యంలోనే జీవితం పండించుకోవాలని కళ్లనిండా, మనసునిండా, ఆలోచనలలోనూ, అణువణువులలోనూ వాకరి కొకరయి వుండి కాపురం చేసుకోవాలనుకునే తన తీయని కల....

సినిమా చూస్తోంది ఒకరోజు.

కథానాయకి భర్త రాకకోసం గుమ్మంలో ఎదురు తెన్నులు చూస్తోంది. అతను వర్షంలో వచ్చాడు తడిసి ముద్దయి.

'అయ్యయ్యో' పైట చెరగుతో అతని తల తుడిచింది. ఆ చెంగును పట్టుకొని లాగుతూ అతను కొంటెగా చూస్తుంటే....

కంచంపెట్టి భోజనం వడ్డించింది. అన్నం కలిపి ఆమెనోట్లో ఒక ముద్ద పెట్టబోయాడు. సిగ్గుపడింది. వద్దనింది. అయినా బలవంతం. అరమూసిన కళ్లతో ఆనందంగా నోరు తెరిచింది.

పడక గదిలో .... నిద్రపోతున్న పిల్లల మధ్యగా పడుకున్న భార్యని తన పక్కలోకి రమ్మని పిలుస్తాడు. పిల్లలు లేస్తారనే భయంతో సైగలు చేస్తాడు. బ్రతిమాలుకుంటున్నట్టు దండం పెడతాడు.

సిగ్గు సిగ్గుగా చూస్తూ, పిల్లలకేసి భయంగా చూస్తూ, దొంగలాగ వచ్చి అతడి చేతుల్లో వాలి, ఆ గుండెల్లో ఒదిగి, ఆ కౌగిలిలో ఒదిసి....

ఇంటికొచ్చాక కూడా అవే ఆలోచనలతో నిద్రరాలేదు పంకజకు. కావాలి....తనకూ అలాంటి ఆనందమయమైన జీవితంకావాలి. అలాంటి భర్త, పిల్లలు, ఆ ప్రేమ, ఆ మాధుర్యం. ఈ కోరిక తీరుతుందా. ఈ కల పండుతుందా.

అందరిలాగే తనకూ పచ్చని పందిరికింద మంగళ వాయిద్యాలమధ్య, పెళ్లిపీటలమీద కూర్చుని బంగారు సూత్రాలు కట్టించుకునే పవిత్ర ఘడియలు వస్తాయా....

"అమ్మా! నాకు పెళ్ళి చేసుకోవాలని వుంది" జడ అల్లుతున్న తల్లితో అంది. దరిదాపుల్లో యెక్కడా అమ్మమ్మ జాడ లేదని గ్రహించే వెల్లడించింది. అల్లుతున్న జడమీద ఆ తల్లి చేతివేళ్ళు గట్టిగా బిగుసుకున్నాయి. ఒక్కక్షణం చేష్టలు దక్కినట్టు నిలబడి పోయింది ఆ తల్లి. మరు నిముషం గట్టిగా నవ్వింది. పకపకా నవ్వింది. పగలబడి నవ్వింది.కళ్లలో నీరు కారిపోయేలా నవ్వింది.

చివ్వున తన జడను ముందుకు లాక్కుని లేచి నిలబడి చురుగ్గా చూసింది తల్లి వేపు.

"పిచ్చిపిల్లా! నీలో నేర్పు వుండాలేగాని రోజూ పెళ్ళేనే. ప్రతిరోజూ నీవు పెళ్ళి కూతురువి అవుతూనే వుంటావు. ప్రతిరాత్రీ నీ కోసం ఓ కొత్త పెళ్లికొడుకు వస్తాడు. రోజూ శోభనమే" మళ్లీ నవ్వింది పకపక.

"అమ్మా...." అసహనంగా అరిచింది పంకజ.

"నేను అడుగుతున్నది అమ్మమ్మా, నీవు చేసుకున్న పెళ్లిళ్లలాంటిదికాదు. నేను కోరుకునేది డబ్బు పారేసి ఆడతనాన్ని కొనుక్కునే మగవాడిని కాదు. అ...మ్మా" ఆ పిల్ల గొంతులో దుఃఖం సుడులు తిరుగుతోంది. మాటలను బయటకు రాకుండా చేస్తోంది. కానీ అప్పుడే ఆ అవకాశం జారవిడుచుకోకుండా తన కోరికలు, ఆశలు, అభిప్రాయాలు చెప్పేసుకోవాలనే ప్రయత్నం.

తల్లికి అర్థం అయీ కానట్టుగా పంకజ ముఖంలోకి చూడసాగింది.

"అమ్మా! నాకు....నాకు నిజంగా పెళ్లి చేయవే. పందిళ్లువేసి పురోహితులను పిలిపించి మేళాలతో, మంత్రాలతో, బంగారు సూత్రాలతో, కొంగుముడులతో, పదిమందిలో నాకు పెళ్లిచేయి. నాకు రోజుకొక పెళ్లి కొడుకు వద్దమ్మా. ఒకేఒక పెళ్లికొడుకు.... జీవితాంతం నన్ను కళ్లలో పెట్టుకొని కాపాడుతూ, నా బరువు బాధ్యతలుమోసే భర్తగా, నా పిల్లలకు తండ్రిగా 'తన భార్య' 'తన పిల్లలు' 'తన సంసారం' తన సర్వస్వమని భావించే ఒకేఒక మగవాడు చాలమ్మా! నాకు కావలసింది, నేను కోరుకునేది అలాంటి జీవితము. అమ్మా నా కోరిక కాదనకు." తల్లి ఒడిలో వాలిపోయి దాదాపు యేడ్చేసింది పంకజ. అంతకంటే వివరంగా తన మనసులో వున్నది యెలా చెప్పాలో తెలియలేదు ఆ పిల్లకి. పసితనంగా తీసుకొని పకపకా నవ్వేసిన పంకజ తల్లి యీసారి నివ్వెరపోయింది. ఈ మాటలన్నది తన కూతురేనా.

'ఇదేం పాడుబుద్ధి' అనుకుంది క్షణం.

అిఁ చిన్నపిల్ల. దానికేం తెలుసూ. మరు




ఒక్కపదం గుండెలమీద సమ్మెటపోటులా తగుల్తోంది.

ఈవిషవలయంలో చిక్కుకోటం తప్పదా?

అమ్మమ్మలాగా .... అమ్మలాగా తనూ డబ్బుపారేసే ప్రతి మగవాడి పంజాలోనూ ఇరుక్కుపోవలసిందేనా?

తల్లి, అమ్మమ్మల డబ్బు దాహానికి, ఆ డబ్బు పారేసే కామాంధుల తృష్ణకు తను బలికావలసిందేనా.

తన గుండెను కాల్చి, తన కోరికను మసి చేసి తనను అమ్మి సొమ్ము చేసుకోవాలనుకునే వీళ్ల దాహం తీర్చడానికేనా తనసొగసు, వయసు, యౌవనం. కాని తనకు....తన గుండెల్లో మెదిలే కోరిక, తను కాంక్షించే స్వర్గం తనే సర్వస్వంగా భావించే ఒకే ఒక్క మగవాడికి, తనను భార్యగా స్వీకరించి తన గుండెలలో కాపురం పెట్టుకునే వాడికి తన వయసు, వలపు, సొగసు అన్నీ ధారపోయాలనుకుంది. అటువంటి వాడిని భర్తగాపొంది అతని ఒడిలో తల దాచుకోవాలని, అతని చేతులలో లాలన పొందాలని, అతడి సాహచర్యంలోనే జీవితం పండించుకోవాలని కళ్లనిండా, మనసునిండా, ఆలోచనలలోనూ, అణువణువులలోనూ వాకరి కొకరయి వుండి కాపురం చేసుకోవాలనుకునే తన తీయని కల....

సినిమా చూస్తోంది ఒకరోజు.

కథానాయకి భర్త రాకకోసం గుమ్మంలో ఎదురు తెన్నులు చూస్తోంది. అతను వర్షంలో వచ్చాడు తడిసి ముద్దయి.

'అయ్యయ్యో' పైట చెరగుతో అతని ల తుడిచింది. ఆ చెంగును పట్టుకొని గుతూ అతను కొంటెగా చూస్తూంటే....

కంచంపెట్టి భోజనం వడ్డించింది. అన్నం పి ఆమెనోట్లో ఒక ముద్ద పెట్టబోయాడు. గ్గుపడింది. వద్దనింది. అయినా బలవంతం. రమూసిన కళ్లతో ఆనందంగా నోరు తెరి ంది.

పడక గదిలో .... నిద్రపోతున్న పిల్లల ధ్యగా పడుకున్న భార్యని తన పక్కలోకి మ్మని పిలుస్తాడు. పిల్లలు లేస్తారనే భయంతో సైగలు చేస్తాడు. బ్రతిమాలు కుంటున్నట్టు దండం పెడతాడు.

సిగ్గు సిగ్గుగా చూస్తూ, పిల్లలకేసి భయంగా చూస్తూ, దొంగలాగ వచ్చి అతడి చేతుల్లో వా, ఆ గుండెల్లో ఒదిగి, ఆ కౌగిలిలో బి సి....

ఇంటికొచ్చాక కూడా అవే ఆలోచనలతో నిద్రరాలేదు పంకజకు. కావాలి....తనకూ అలాంటి ఆనందమయమైన జీవితంకావాలి. అలాంటి భర్త, పిల్లలు, ఆ ప్రేమ, ఆ మాధుర్యం. ఈ కోరిక తీరుతుందా. ఈ కల పండుతుందా.

అందరిలాగే తనకూ పచ్చని పందిరికింద మంగళ వాయిద్యాలమధ్య, పెళ్లిపీటలమీద కూర్చుని బంగారు సూత్రాలు కట్టించుకునే పవిత్ర ఘడియలు వస్తాయా....

"అమ్మా! నాకు పెళ్ళి చేసుకోవాలని వుంది" జడ అల్లుతున్న తల్లితో అంది. దరిదాపుల్లో యెక్కడా అమ్మమ్మ జాడ లేదని గ్రహించే వెల్లడించింది. అల్లుతున్న జడమీద ఆ తల్లి చేతివేళ్ళు గట్టిగా బిగుసుకున్నాయి. ఒక్కక్షణం చేష్టలు దక్కినట్టు నిలబడి పోయింది ఆ తల్లి. మరు నిముషం గట్టిగా నవ్వింది. పకపకా నవ్వింది. పగలబడి నవ్వింది.కళ్లలో నీరు కారిపోయేలా నవ్వింది.

చివ్వున తన జడను ముందుకు లాక్కుని లేచి నిలబడి చురుగ్గా చూసింది తల్లివేపు. "పిచ్చిపిల్లా! నీలో నేర్పు వుండాలేగాని రోజూ పెళ్ళేనే. ప్రతిరోజూ నీవు పెళ్ళి కూతురువి అవుతూనే వుంటావు. ప్రతిరాత్రీ నీ కోసం ఓ కొత్త పెళ్లికొడుకు వస్తాడు. రోజూ శోభనమే" మళ్లీ నవ్వింది పకపక.

"అమ్మా...." అసహనంగా అరిచింది పంకజ.

"నేను అడుగుతున్నది అమ్మమ్మ, నీవు చేసుకున్న పెళ్లిళ్లలాంటిదికాదు. నేను కోరుకునేది డబ్బు పారేసి ఆడతనాన్ని కొనుక్కునే మగవాడిని కాదు. అ...మ్మా" ఆ పిల్ల గొంతులో దుఃఖం సుడులు తిరుగుతోంది. మాటలను బయటకు రాకుండా చేస్తోంది. కానీ అప్పుడే ఆ అవకాశం జారవిడుచుకోకుండా తన కోరికలు, ఆశలు, అభిప్రాయాలు చెప్పేసుకోవాలనే ప్రయత్నం.

తల్లికి అర్థం అయీ కానట్టుగా పంకజ ముఖంలోకి చూడసాగింది.

"అమ్మా! నాకు....నాకు నిజంగా పెళ్లి చేయవే. పందిళ్లువేసి పురోహితులను పిలిపించి మేళాలతో, మంత్రాలతో, బంగారు సూత్రాలతో, కొంగుముడులతో, పదిమందిలో నాకు పెళ్లిచేయి. నాకు రోజుకొక పెళ్లి కొడుకు వద్దమ్మా. ఒకేఒక పెళ్లికొడుకు.... జీవితాంతం నన్ను కళ్లలో పెట్టుకొని కాపాడుతూ, నా బరువు బాధ్యతలుమోసే భర్తగా, నా పిల్లలకు తండ్రిగా 'తన భార్య' 'తన పిల్లలు' 'తన సంసారం' తన సర్వస్వమని భావించే ఒకేఒక మగవాడు చాలమ్మా! నాకు కావలసింది, నేను కోరుకునేది అలాంటి జీవితము. అమ్మా నా కోరిక కాదనకు." తల్లి ఒడిలో వాలిపోయి దాదాపు యేడ్చేసింది పంకజ. అంతకంటే వివరంగా తన మనసులో వున్నది యెలా చెప్పాలో తెలియలేదు ఆ పిల్లకి. పసితనంగా తీసుకొని పకపకా నవ్వేసిన పంకజ తల్లి యీసారి బిత్తెర పోయింది. ఈ మాటలన్నది తన కూతురేనా.

'ఇదేం పాడుబుద్ధి' అనుకుంది క్షణం.

ఆఁ చిన్నపిల్ల. దానికేం తెలుసూ. మరు

క్షణం కొట్టిపారేసింది ఆ మాటలు. మాటల నయితే తృటిలో కొట్టి పారవేయగ గింది కానీ తన దృష్టిలో "పాడు బుద్ధి" అనిపించిన ఆ ఆలోచన కూతురి గుండెల్లో విత్తనంగానే కాక మొలచి, మొలకెత్తి మొక్కయి కొమ్మలు, రెమ్మలు వేసుకుని మానుగా యింది. మాటలు కొట్టేసినంత తేలికగా మనసును కొట్టేయటం జరగదని ఆ తరువాతే ఆవిడకి తెలిసింది.

"చూడు పంకజా! యిది యివాళ కొత్తదేం కాదు. కాక మాతో ప్రారంభం అయినదీ కాదు. ఇది తరతరాలుగ మన వృత్తి."

"వద్దమ్మా! ఇట్లాంటి నీచమయిన వృత్తి మాత్రం వద్దు. నేను బాగా చదువుకుంటాను. వుద్యోగం చేస్తాను. జీవనాధారం కోసమే అయితే. కాలం మారిపోయింది అమ్మా. అందరూ వాళ్ళ వృత్తుల్నే అంటిపెట్టుకొని వున్నారా?"

తల్లికి తిక్క రేగింది.

"పసిపిల్లవని పయంగా చెబుతూంటే ఏమిటే మాటలు జోరుగా వస్తున్నాయి. ఎవరి కులవృత్తి వాళ్ళది. తప్పా..తరతరాలుగా వచ్చింది యీనాడు నీచమయిందా. చదువుతుందట కోడి చదువు. చదివినవాళ్ళందరూ వూళ్ళు ఏలేస్తున్నారు. పిలిచి పంచుతున్నారు వుద్యోగాలు కదూ. నలుగురి మధ్యకెళ్ళి చదవటం పదిమందిలో కూర్చుని వుద్యోగాలు చేయటం అంత సులభమా. ఈ మగవాళ్ళు పొంచే వుంటారు తల్లీ ఏ కొంచాన అయినా కబళించాలని. హాయిగా యింటి పట్టున వుండి అలాంటివాళ్ళను పట్టూ తిప్పుకుంటూ.."

"అమ్మా నేను చదవటం వుద్యోగం చేయటం నీ కిష్టంలేకపోతే, అది అంత కష్టతరమయినదే అయితే పోనీ వద్దులే. నాకు పెళ్ళి చేసేయి. నా సంసారం నేను చేసుకుంటాను. అంతేగాని యిలా.."

"ఆ..హా..పెళ్ళి చేసుకుంటావా పెళ్ళి. ఎవరిని. ఎవర్నయినా చూసుకున్నావా. ఎవడే నిన్ను చేసుకునే వాడు. మన కులంలో పిల్లని పెళ్ళి చేసుకోగల వాడిని చూపించు చూస్తాం".

"అమ్మా కాలం మారింది. మనుషులూ మారుతున్నారు. నన్నూ, నా మంచితనాన్ని గ్రహించి నన్ను చేసుకునేవాడు వుండక పోడు. అలాంటి వాడు దొరికేవరకూ కాచుకనే వుంటాను. నన్ను చేసుకోగలవాడికి, అందం వద్దు, చదువు వుండాల్సిన అక్కర లేదు. ఐశ్వర్యం కోరను. నన్ను పెళ్ళి చేసుకుని తీసుకుపోయి తన భార్యగా గుండెలో దాచుకునే వాడుంటే చాలు. రోజంతా కాయకష్టం చేసుకుని గంజిత్రాగి బ్రతకడానికయినా నేను సిద్ధమే.."

"పంకజా! యెంత లేనివాడయినా ఎన్ని లేనివాడయినా మన కులం పిల్లను చేసుకోడమ్మా. నీవెంత మంచిదానివయినా సరే. ఒకవేళ చేసుకున్నా వాడు నిన్ను నమ్మలేడు. నీలో ప్రవహించే రక్తంమీద వాడికి అనుమానమే. కోరి కష్టాలు తెచ్చుకోకు."


"అమ్మా ఇంకేం చెప్పకు. ముందు నాకు పెళ్ళిచేయి. నన్ను చేసుకునేవాడిని చూడు. ఆ తరవాత నా తలరాత."

---

# మెరీనా

రాత్రి
దూరంగా హార్బర్‌లో
ఉయ్యాలలూగుతున్న నౌకల్ని చూస్తే
సముద్రం వెలుగుతున్నట్టుంటుంది-
చీకట్లని చీల్చుకుంటూ
కెరటాల్ని తరుముకొంటూ వస్తుంటాయి
స్కేటింగ్ చేస్తున్నట్టు కొయ్యపడవలు-
చేయెత్తి చరిత్ర పాఠాలు
చెపుతున్న కన్నగి వైపు
కన్నెత్తయినా చూడకుండా
జారిపోతుంటాయి చిన్న కార్లు
ఒంటి కంటి సముద్రరాక్షసిలా
నిలిచి వుంటుంది ఏకాకి లైట్‌హావుసు
అక్కడే దొరికిన గవ్వని చూపించి
అప్పుడే ఆఫ్రికా నుంచి వొచ్చిందంటాడు
శంఖాలమ్ముకునే శరవణన్ నాతో
అక్కడ వీచే
తమిళ ప్రభంజనాల మధ్య,
మధ్య మధ్య తెలుగు తెమ్మెరలు
దారబడి చోద్యం కలిగిస్తుంటాయి——
కాళ్ళ కింద ఇసుక రేణువులు
క్షణాల్లా జరిగిపోతుంటాయి——
వెన్నెలలో చుట్టూ చూస్తే అనిపించింది;
మద్రాసుపిల్ల పాదాల మీద
జీరాడుతున్న సిల్కు పరికిణీలా వుంది సముద్రం!

——దేవిప్రియ




మూర్ఖత్వం కాస్తా మంకుపట్టు అయినట్టు అనిపించిన పంకజతల్లి రెచ్చిపోయింది.

"చిన్నపిల్లవని నయాన, భయాన చెబుతూంటే గ్రుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందన్నట్టు నీతులు చెబుతోంది. లోకానుభవం నీకు లేకపోవచ్చు. నాకుంది. కనకవర్షంకురిసే రోజులు వస్తూంటే, కలో గంజో తాగుతుందట. అదృష్టం అందలం యెక్కిస్తేబుద్ధి బురదలోకి లాగిందని పిచ్చి పిచ్చి వేషాలు వేయకు. రేపు రోజు బాగుంది. నాయుడు గారు కబురు పంపాడు. రమ్మన్నాను. ఆయన్ని వల్లో వేసుకున్నావో నీ ఒళ్లంతా బంగారం."

"అమ్మా" గొంతు చించుకున్నట్టు అరిచింది పంకజ.

"డబ్బు..బంగారం..డబ్బు .. బంగారం. యింతేనా నీ దృష్టిలో యింక దేనికీ విలువ లేదు అవునా!" అస్పష్టంగా అంది.

"చిన్న పిల్లవు నీకు తెలియదు. ఈ ప్రపంచం వుండేదే డబ్బుతో. నువ్వు కోరుకొన్నట్టు కాలం మారినా, మనుషులు మారినా బుద్ధులు మారలేదు. యింతెందుకు. మన యీ వృత్తి నీచమయినదని మనల్ని యిలాంటి వృత్తిలోంచి బయటికి లాగి వుద్ధరించాలని నీతులు చెప్పే యెందరో వున్నారన్నావు. వాళ్లని అడిగి చూడు. అందులో ఒక్కరయినా మనవాళ్లని తమకుగానీ, తమ పిల్లలకుగానీ పెళ్ళి చేసుకుంటారేమో. ఇదంతా నీ కర్మం కాదు, కడుపులో చల్ల కదలకుండా జీవనం సాగించాల్సిన అదృష్టం వదులుకుని యింత డబ్బు .. యింతింత బంగారం..వదులుకొని.."

'ఆ బంగారంతో నీ శవానికి కవచం యించుకుని ఆ డబ్బంతా గోతిలో నీచుట్టూ రిపించుకొని సమాధి కట్టించుకో' పైకి అనక లోలోపలే గొణిగింది పంకజ.

"నాయుడిగారి ప్రాపకంతో యెంత దర్జా స్తుందో నీకేం తెలుసు. ఆయన మోజు రే లోగా బాగా రాబట్టుకొనేస్తే, ఆ తరాత అలాంటి మారాజు మళ్లీ యెవరో కరు దొరుకుతారు.."

తల్లిమాటలు గుండెలు చీలుస్తున్నట్లుంటే ద్రరాలేదు పంకజకు. 'రేపు' తలుచుకుంటేనే భయంగావుంది. ఈ శృంఖలాలు ంచుకొని ఎటైనా వెళ్ళిపోతే? యెక్కడికి.. ను యెక్కడికి పోగలదు. తన కెవరు సరా....ఎవరు రక్ష. ఇది కధా, సినిమా దుగదా. ఇల్లు విడచి పారిపోవడం అంత లభమా? దారీ, తెన్నూ, గమ్యంలేకుండా డు విడచిపోతే, తనలాంటి ఆడపిల్ల మవుతుంది? తనలాంటి వాళ్ళని ఎరవేసిలాగి బళింపజూసే రాక్షసులు ఎందరో. పదిమంది తుల్లో పడి తరవాత మాత్రం జరిగేది ముంది. ఇక్కడెలా జరుగుతుందో.... క్కడా అలాగే. స్థానబేధం అంతే. అయితే న కల తన వూహలు అంతా నేలపాలేనా.. ను కోరుకున్న జీవితం యీ జన్మలో భించని పరమేనా..

తెల్లవారింది.

'ఇవాళ తలంటు పోసుకో పంకజా.'

తల్లికేసి పాలిపోయిన ముఖంతో, నీళ్లు ండిన కళ్ళతో చూసింది.

'అమ్మా నాకు యిష్టం లేదే. నేను...."

"నీ ముఖం. ఈ రోజు గడిచిపోయాక చూడు. రేపు నీలో ఎంత వుత్సాహం ఎం ఆనందం వుంటాయో. నేను చెప్పినట్లు వినే. ఆయన వ్రేలికున్న వజ్రపుటుంగరం తెల్లారేసరికి నీ వ్రేళ్లకు మెరుస్తుంది చూడు".

ముసి ముసిగా నవ్వుతున్న తల్లిని చూసి 'ఛి' అనుకుంది పంకజ.

రాక్షసి అనుకుంది ఆమె మనసు. హంతకురాలు అనుకున్నాయి మొదలంటా నరుక్కుపోతున్న కోరికలు.

ఈ నరకం భరించక తప్పదు. తెగించి పారిపోయే ధైర్యం లేదు. సాయంత్రం వరకు దిగులుగా భయంగా కూర్చుండిపోయింది.

ఆ రాత్రికి అలంకరణ సాయంత్రం నుంచే ప్రారంభమైంది. పందిరి మంచం పూల రధంలా తయారయింది. పట్టు పరుపులు, పట్టు దిళ్ళు, పిండి వంటలు ఇవన్నీ చూస్తుంటే పంకజ గుండెలపైన ఎవరో సమ్మెటలతో బాదుతున్నట్లుగా వుంది. తనేం కావాలనుకుంది? ఇప్పుడేం జరగబోతోంది?

గదిలో నిలువుటద్దం ముందు నుంచుంది పంకజ.

తనకు యివాళ పెళ్లి కాదు. కాని తను పెళ్ళికూతురి అలంకరణలో వుంది. పూల జడ, తెల్లని పాల నురుగులాంటి పట్టు చీర, ఒంటినిండా బంగారపువి, రాళ్ళవి, కెంపులవి పచ్చలవి బోలెడు నగలు. విశాలమైన కళ్ళను మరింత విశాలం చేస్తూ దిద్దిన కాటుకరేఖలు, బుగ్గన చుక్క, ఎర్రని తిలకం బొట్టు....

'పుత్తడిబొమ్మలా వుంది' అమ్మమ్మ మాటలకు నవ్వుకుంది.

అవును. తను పుత్తడిబొమ్మ. అలంకరణలు చేసేకొద్దీ అందాలొలికించే బొమ్మ. అంతే. అంతరంగం లేని బొమ్మ. ఆశలు, కోరికలు యివేవీ లేని బొమ్మ.

పంకజ మనసు మబ్బులు కమ్మిన ఆకాశంలా వుంది.

ఎంతో పెంకితనం చేస్తుందనుకుని ఎలా యెలా అలరించాలో యెలా సమాధానపరచి, నచ్చజెప్పి పంపాలో మననం చేసుకున్న తల్లి, అమ్మమ్మ పిల్ల కుదురుబాటుకి ఆశ్చర్యపోయారు. ఆనందం పొందారు.

గదిలో మంచంమీద కూర్చుని వుంది పంకజ. ఎదురుగా నిలువుటద్దం. అద్దంలో అందాల పెళ్ళికూతురు.

ఆ పెళ్ళి కూతురిని చూస్తుంటే పంకజ ఆలోచనల్లో ఏవేవో చోటు చేసుకుంటు

న్నాయి. ఆ బింబం ప్రక్కనే ఓ పెళ్ళి కొడుకు.

మాంగల్యాలు కడుతూ .... తలంబ్రాలు పోసుకుంటూ....పాదాల ముందు కూర్చుని మెట్టెలు తొడుగుతూ...

ఓహ్ తను పెళ్ళికూతురు కానేలేదు. పీటలమీద కూర్చోనే లేదు. సూత్రాలు లేవు తలంబ్రాలు లేవు. ఒకేసారి వేరుగా శోభనపు పెళ్ళికూతురయి పందిరిమంచం ఎక్కేసింది. ఆశ్చర్యంగా తనలో తను నవ్వుకుంది అద్దంలో తన ప్రతిబింబం చూసుకుంటూ. ఒళ్ళు ఝల్లుమంది పంకజకు. అద్దంలో మరో ప్రతిబింబం గది తలుపులు గడియ వేస్తూ.

నవ్వును లేచి నిలబడింది. పులిని చూచిన లేడిలా గజగజ వణికింది.

'ఏం పిల్లా! తావా కుశలగున్నావు. నీలో నీవే నవ్వుకుంటున్నావ్' వస్తున్నాడు. దగ్గరగా.... యింకా యింకా ....దగ్గరగా.

నాయుడు నవ్వుతున్నాడు. కళ్ళెగర వేస్తున్నాడు. సైగలు చేస్తున్నాడు.

నాయుడి నవ్వులో గెలుపు.

నాయుడి కళ్ళలో వాంఛ.

నాయుడి సైగలలో దర్పం.

తొలిసారి తనకు అంకితం అవుతోంది. మొట్టమొదటి మగవాడుగా తాను దేహాన్ని అనుభవించాలి.

"కొత్తకదా. జాగ్రత్త నాయుడు బాబూ" పిల్ల తల్లి మాటలు గుర్తే లేవు నాయుడికి. ఒడిసి పట్టుకున్నాడు. పంకజ పెదవుల మీద రక్తం చిమ్మింది. గిజగిజలాడి పోయింది. రెక్కలు విరిగిన పక్షిలా కొట్టుకుంది కాసేపు.

"కాస్త ఆగండి. నాకు భయంగా వుంది" వణుకుతూ అంది.

పిల్ల తల్లి మాటలు స్ఫురించాయి నాయుడికి.

నిజమే. తను తొందరపడ్డాడు. ముందుగా మచ్చిక చేసుకోవద్దూ.

మంచంమీద కూర్చున్నాడు. బంగారు బొమ్మలా మెరుస్తున్న పంకజాన్ని చూస్తూంటే యెంతసేపో ఆలశ్యం చేయలేకపోతున్నాడు.

"చూడు పిల్లా నీకేం కావాలో చెప్పు. లేనిది నీ పాదాలముందు పడేలా చేస్తాను. నన్ను నీవు సంతోషట్టాలేగాని నేనివ్వలేనిది లేదు. నీలాంటి అపరంజి బొమ్మకు ఎంతయినా యివ్వొచ్చు. ఏమిచ్చినా చాలదసలు. ఇంతకూ యీ రాత్రికి మొదటి కానుకగా నీకేం కావాలో చెప్పు" మీసాలు మెలివేస్తున్నాడు నాయుడు.

తల తిప్పి రెండు నిమిషాలు ఆయనకేసి చూసింది పంకజ. ఈ నాయుడికి తన యీడు ఆడపిల్లలందరూ కూతుళ్ళేం ఖర్మ మంచి వయసులోనే పెళ్ళయి వుంటే నా అంత మనుమరాళ్లు కూడా వుండివుంటారు....

"ఏం అడగాలా అని ఆలోచిస్తున్నావా లేక అడిగింది యివ్వకపోతే అనుకుంటున్నావా. నా సంగతి నీకు ముందు ముందు తెలుస్తుంది. అడిగి చూడు."

"నాకు కావలసింది ఏదయినాసరే యిస్తారా" చప్పున అంది పంకజ.

"ఓ........"

"నేను చెప్పినట్లు చేస్తారా" ఆశగా అడిగింది.

క్షణంసేపు అనుమానం వచ్చింది నాయుడికి. ఏం చేయమంటుంది యీ పిల్ల -

'ఓ..ఇప్పుడు నిన్ను వదిలి బయటికెళ్ళటం తప్ప ఏదయినా సరే'

తన ముందు జాగ్రత్తకు తనను తానే అభినందించుకున్నాడు.

తన జాకెట్టులోకి చేయిపోనిచ్చి ఏదో బయటికి లాగింది. నాయుడి ముందుకు వచ్చి నుంచుంది. గుప్పెడు తెరిచింది.

పసుపుకొమ్ము కట్టివున్న పసుపుతాడు. తెల్లటి అరచేతుల్లో పచ్చటి పసుపుకొమ్ము.

"దీన్ని ముందుగా నా మెడలో కట్టండి"

విస్తుపోయాడు నాయుడు. నోట్లో మాట రాలేదు నిముషం పాటు.

ఫక్కుమని నవ్వాడు.

చురుగ్గా చూసింది పంకజం.

"ఇదా నీ కోరిక. దీంతో నా పెళ్లామయి పోదామనా?" మళ్ళీ మళ్ళీ నవ్వాడు.


"మీరు నా భర్త కావాలని...."

"ఓసి పిచ్చిపిల్లా. నాలాగ యెందరో నీ గుమ్మంలోకి వస్తారు. నీకోసం యెందరో పందిరిమంచం యెక్కుతారు. అందరితో

## స్థానభ్రష్ట

చీకటి పడుతోందని గదిలో కెళ్లి
ఎవరో నిట్టూర్చినట్టయి చుట్టూ చూశాను
లాంతరు వెలిగించబోగానే
'నేనంటూ' చేరింది నిశ్శబ్దంగా వెలుతురు
ఆర్తనాదాల్లాంటి చిటపటలు—గుసగుసలు
ఏవో విన్నట్టయి
కలయ చూశాను గదినంతా
కుంచించుకుపోయి
లాంతరు పాదాల్ని కౌగలించుకుని
ఏదో బ్రతిమాలుతోంది నిశీథిని—
కొన్ని క్షణాల తర్వాత వినిపించింది
'నన్ను స్థాన భ్రష్టను చేసిన
మానవుడు ఎంత స్వార్థపరుడో' అని
గుచ్చుకు పోయిందా మాట
నా హృదయంలోకి.

—లలితా ప్రసాద్




యిలా తాడు కట్టించుకుంటూపోతే అది చేంతాడయిపోతుంది".

తన హాస్యానికి తనే మళ్లీ మళ్లీ నవ్వాడు. అలాగే చూస్తూ నుంచుంది పంకజ.

ఆ పిల్ల నడుం చుట్టూ చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు. ముఖంమీదికి వంగబోయాడు. విడిపించుకుంది.

ఒక అడుగు దూరం జరిగింది. తన రెండు చేతులతో ఆ పసుపుతాడు కొసలను పట్టుకుంది.

పసుపుకొమ్ము వ్రేలాడుతోంది మధ్యగా.

"ముందు దీన్నికట్టాలి"మొండిగా అంది.

ఇక లాభం లేదనుకున్నాడు నాయుడు. హాస్యాలాడే ఓపిక లేదు.

ఆలశ్యం, భరించే ఓర్పు అంతకన్నా లేదు. ఆ పిల్లని అలా చూస్తూ మాటలతో కాలహరణం అవివేకం.

చప్పున ఆ పసుపుదారం అందుకున్నాడు. తల వూపాడు.

పంకజ అడుగు ముందుకు వేసి మంచం మీద కూర్చుంది. నాయుడి ముఖంలోకి ఒక సారి చూపింది. మెల్లిగా తలను ముందుకు వంచింది. నాయుడు ఆ దారాన్ని పంకజ మెడలో కట్టాడు. ముళ్లు వేశాడు.

పంకజ కళ్లలోంచి రెండు కన్నీటి బొట్లు జారాయి.

చుట్టూ నిశ్శబ్దంగా వుంది. అయినా -

పంకజ చెవుల్లో మంత్రాలు వినబడు తున్నాయి. బాజాలు మారుమ్రోగుతున్నాయి. కళ్లముందు పచ్చని పందిరి. పెళ్లిపందిరి, పెళ్ళిపీటలు .... తలంబ్రాలు .... ఆ పిల్ల గుండెల్లో కొండంత సంతోషం.

ఎత్తి మంచంమీద కుదేయటంతో పెళ్ళి సంబరం ఆగిపోయింది.

ఆ పిల్ల జంకుని, భయాన్ని మరో రకంగా అర్థం చేసుకున్నాడు నాయుడు.

"నీవు చేయమన్నట్టు చేశాను కదా. పిచ్చి పిల్లవు కాకపోతే తొలి రాత్రి యిదా కోరేది"

"ఇంకోటి వుంది."

"ఏమిటి. చెప్పు త్వరగా. నిన్ను చూస్తూ ఆగలేకపోతున్నాను. తొలిసారిగా నిన్ను పొందటంకోసం ఈరోజు కోసం ఈ రాత్రి కోసం యెన్నాళ్లుగా కాచుకుని వున్నానో తెలుసా. ఈ అవకాశం నాకే యివ్వడానికి మీ అమ్మకు అమ్మమ్మకు యెంత డబ్బు...."

"వాళ్ల విషయం తీసుకురావద్దు. నాకు కానుక కావాలి."

"ఎప్పుడో చెప్పాను ఏం కావాలో అడగ మని. త్వరగా అడిగెయ్ మరి."

"ఆ వుంగరం...."

'ఓహ్ అంతేనా'.

తళ తళలాడుతున్న వజ్రపుటుంగరం పంకజం వ్రేలికి తొడిగాడు.

ఇప్పటికే ఎంతో ఆలశ్యం అయినట్టు ఇక క్షణమయినా ఆగలేదు నాయుడు.

నవనవలాడే గులాబి బాల కరకుహస్తాల్లో నలిగి, వడిలి వాడిపోయింది.

అలిసిపోయి గుర్రుపెడుతున్న నాయుడి చేతులు తనను చుట్టుకుని వున్నాయి.

నెమ్మదిగా వాటిని తొలగించుకుంది. మంచం దిగింది.

ఆమె కళ్లు [illegible] పోతున్నాయి. ఒంట్లో వివరీత మ[illegible] నొప్పులు. యెక్కడలేని నిస్సత్తువ.

ఇదే తనకు మొదటి రాత్రి. యిదే చివరి రాత్రికూడా.

కనిపించని భగవంతుడికేసి చేతులు జోడించింది పంకజ. నోట్లోంచి మాట రావటం లేదు. ఆ పిల్ల మనసు భగవంతు డిని ప్రార్థిస్తోంది.

ఈ జన్మలో నాకు వివాహ యోగ్యత లేదు. నాకు లభించిన అవకాశం మేరకు నా కోరిక తీర్చుకున్నాను. నీవు నిర్ణయించిన గడువు నాకు తెలియదు. కానీ ముందుగా జీవితాన్ని చాలిస్తున్నాను. మళ్లీ జన్మలో నయినా నాకు మంచి కులస్థుల యింట జన్మించే వరమియ్యి. నాలాంటి ఆడపిల్లలను పుట్టించొద్దు. యిలాంటి అభాగ్యులను చెయ్యొద్దు....

అడుగులో అడుగు వేసుకుంటూ మంచం చేరుకుంది పంకజ. నాయుడి పక్కలో ఒదిగి పడుకుంది. కళ్లు మూసుకుంది. మూసిన రెప్పల వెంబడి నిశ్శబ్దంగా నీళ్లు జారిపోతు న్నాయి. అవి యింకెంతోసేపు కారవని, ఆ మూసిన కళ్లు యింక తెరుచుకోవని ఆ పిల్లకు మాత్రమే తెలుసు. నాయుడి మెడని చుట్టి వున్న. ఆ తెల్లటి చేతికి యిప్పుడా వుంగరం మాత్రం లేదు.

